## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181, 8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | సోమవారం 17 జూన్ 2024 | పేజీలు : 4 వెల : రూ.2


## ట్రాఫిక్ పరిష్కారానికి హోంగార్డులు



**మన వార్త** హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సిబ్బంది కొరతను అధిగమించేందుకు హోంగార్డులను ట్రాఫిక్ విధుల్లో నియమించాలని సూచించారు. ట్రాఫిక్‌జామ్‌ల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఎఫ్ఎం రేడియోల ద్వారా ప్రజలకు అందజేయాలన్నారు. శనివారం ఉ పముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, డి.శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌తో కలిసి బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సీఎం సందర్శించారు. వర్షాకాలం నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఔటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్) పరిధిలోని ప్రాంతాలను యూనిట్‌గా తీసుకుని విపత్తు నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలన్నారు. ఓఆర్ఆర్ లోపల ఉన్న సీసీ కెమెరాలన్నింటిని కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేయాలని ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా పటిష్ఠ వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే వరద తీవ్రత ఎక్కువగా ఉండే 141 ప్రాంతాలను గుర్తించినట్లు అధికారులు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు. వరద నీటి సమస్యకు పరిష్కారంగా వాటర్ హార్వెస్టలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సీఎం వెంట సీఎస్ శాంతి కుమారి, డీజీపీ రవిగుప్తా, హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాసరెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.

## వేములవాడ రాజన్న సన్నిధిలో భక్తుల రద్దీ



**మన వార్త** దక్షిణ కాశీగా వీరాజిల్లుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలతో పాటు పక్క రాష్ట్రాలైన కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ ,మహారాష్ట్ర, చత్తీస్గడ్ ల నుండి వేలాది సంఖ్యలో స్వామివారి భక్తులు తరలివచ్చారు.తెల్లవారుజామున పవిత్ర స్నానాలు ఆచరించి స్వామివారి దర్శనం కోసం భక్తులు క్యూ లైన్ లో బార్లు తీరారు. స్వామివారి దర్శనం కోసం సుమారు నాలుగు గంటల సమయం పడుతుంది. సెలవు దినం కావడంతో భక్తుల రద్దీ గణనీయంగా పెరిగింది.సుమారు 50 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా నలభై లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆలయ ఇంచార్జి ఈఓ రామకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు.

### ఆరేళ్ల చిన్నారిపై లైంగగిక దాడి ఘటన స్థలాన్ని పరిశీలించిన మంత్రులు

## ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు



**మన వార్త** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆరేళ్ల చిన్నారిపై అత్యచారం,హత్య ఘటన స్థలాన్ని రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, సీతక్క లు పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే విజయు రమణారావు లతో కలిసి పరిశీలించారు.రెండు రోజుల క్రితం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లో దారుణం చోటు చేసుకుంది. ఆరేళ్ల బాలికపై లైంగిక దాడి చేసి హత్య చేశాడు ఓ దర్మార్గుడు. కాట్నపల్లి మమత రైస్‌మిల్‌లో ఈఘటన చోటు చేసుకుంది. యూపీకి చెందిన కూలీ బలరాం బాలికను ఎత్తుకెళ్తున్న దృశ్యాలు సీసీపుటేజీలో రికార్డ్ అయ్యాయి.బాలిక తల్లిదండ్రులతో కలిసి నిద్రిస్తుండగా బలరాం బాలికను సమీపంలోని పొదల్లోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. రాత్రి నిద్ర లేచి చూసేసరికి బాలిక కనిపించకపోవడంతో తల్లిదండ్రులు బాలిక కోసం వెతకగా సమీపంలోని పొదల్లో మృతదేహం కనిపించింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న సుల్తానాబాద్ పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. ఇక ఆదివారం ఘటన స్థలాన్ని రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, సీతక్క లు పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే విజయ రమణారావు లతో కలిసి పరిశీలించారు. రామగుండం సిపి శ్రీనివాసును వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

## వాసవి క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు చేయడం ఆనందాన్నిస్తుంది





**-వాసవి క్లబ్ అధ్యక్షుడు లెంకలపల్లి శరత్**

**మన వార్త** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో భాగంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాల మేరకు ఆదివారం పట్టణంలోని నిరుపేదలకు వాసవి క్లబ్ అధ్యక్షుడు లెంకలపల్లి శరత్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ సభ్యులతో కలిసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లెంకలపల్లి శరత్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాల మేరకు జమ్మికుంట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాన్ టూ డస్క్ కార్యక్రమం లో భాగంగా పట్టణంలో బి సి ఐ టి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పట్టణంలోని నిరుపేదలకు పలు సేవా కార్యక్రమాల ద్వారా సహాయం అందించారు. ఉదయం సూర్యోదయం నుండి మొదలు కొని సూర్యాస్తమయం వరకు వివిధ రకాలుగా సేవలు అందించినట్లు ఆయన తెలిపారు. ఉదయం పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయాల్లో పూజలు నిర్వహించామని అనంతరం ఆలయానికి చార్జింగ్ లైట్లు బహుకరించడం జరిగిందని అన్నారు . అంతేకాకుండా విధి నిర్వహణలో భాగంగా ప్రజలకు సేవ చేస్తున్న పలువురు పోలీసులకు సన్మానం చేయడం జరిగిందని శరత్ తెలిపారు. అనంతరం పట్టణంలోని పలువురు వీధి వ్యాపారులకు ఎండ వేడిమి, వర్షానికి తడవకుండా పెద్ద గొడుగు అందించినట్లు ఆయన లను వారికి తెలిపారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా పట్టణంలోని ఆవాస విద్యాలయానికి వాటర్ ట్యాంక్ ను బహుకరించడం జరిగిందని ఆయన తెలిపారు. దీనితోపాటు పుస్తకాలు పెన్నులు స్కూల్ పిల్లలకు పెన్సిల్లు అందిం చిన ట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రెసి "డెంట్ మాడ వెంకట సుబ్బారావుతోపాటు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ అల్లంకి లచ్చయ్య హాజరై మాట్లాడుతూ, సమాజ సేవలో వాసవి క్లబ్బులు ముందు ఉంటాయని ఆర్యవైశ్యు ల తోపాటు సమాజంలోని పేదలకు ఎప్ప టికప్పుడు తమ వంతు సహాయ సహకా రాలు అందించడం గొప్ప విశేషమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి గంప సురేందర్ రీజనల్ సెక్రటరీ గందె ప్రవీణ్ జోనల్ చైర్మన్ అయిత రమాదేవి ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డి నేటర్ తంగళ్ళపల్లి రాజా భాస్కర్ జిల్లా బాధ్యులు వ్యాంసాని రమేష్ ఆకినపల్లి శ్రీనివాస్ తో పాటు జమ్మికుంట వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి కాసం నాగరాజు కోశాధికారి చిదురాల కృష్ణమూర్తి తోపా టు అడిషనల్ జనరల్ సెక్రెటరీ యాద శ్రీధర్,వాసవి క్లబ్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


మన వార్త ప్రజాగళానికి అక్షర రూపం MANA VAARTHA

epaper

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## బిజిగిరి షరీఫ్ దర్గా

### ఉరుసు ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జమ్మికుంట సీఐ





మన వార్త జమ్మికుంట మండ లంలోని బిజిగిరి షరీఫ్ దర్గా ఉరుసు ఉత్సవాల ఏర్పాట్లని జమ్మికుంట పట్టణ సిఐ వరంగంటి రవి పరిశీలించారు. జూన్ 17 నుండి మూడు రోజులపాటు నిర్వహించే ఉర్సు ఉత్సవాలలో పాల్గొనే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, రవాణా సౌకర్యం, దూర ప్రాంతం నుంచి వచ్చే భక్తులకు స్నానాలకు ఏర్పాట్లు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేయాలని, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు అందిస్తామని దర్గా కమిటీ సభ్యులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలోదర్గా ముతవల్లి మహమ్మద్ అక్బర్ అలీ, దర్గా ముతవల్లి కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్ దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్, దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్,షా హుస్సేన్ సభ్యులు అహ్మద్, లతీఫ్ హుస్సేన్, ఆజమ్, జలీల్, తాజ్ తదితరులు పాల్గొన్నారు

# యుద్ధాలతో ప్రపంచం వణికి పోతుంది..



**మన వార్త** ప్రపంచం అంతటా ప్రస్తుతం రెండు ప్రధాన మరియు పాలస్తీనా మధ్య అలాగే ఉక్రెయిన్ మరియు కాల్పుల విరమణ ప్రకటించలేదు. అయితే మరో ఇజ్రాయెల్ ప్రస్తుతం వైరంలో ఉన్నాయి.ఈ అమెరికా కూడా తోడైతే పెను యుద్ధానికి ఒక జ్యోతిష్కుడు ఇప్పుడు షాకింగ్ జోస్యం యుద్ధాలు జరుగుతున్నాయి.ఈ యుద్ధాలు ఇజ్రాయెల్ రష్యా మధ్య ఉన్నాయి.ఇప్పటి వరకు గాజాలో ఇజ్రాయెల్ యుద్ధం జరిగే అవకాశం ఉందా? ఇరాన్ మరియు సందర్భంలో, మరొక యుద్ధం సంభవించవచ్చు. దీనికి దారితీయవచ్చు. ఇండియన్ నోస్ట్రాడమస్ అని పిలువబడే చెప్పాడు.యావత్ ప్రపంచాన్ని షేక్ చేసే జోస్యం చెప్పాడు ఈ జ్యోతిష్యుడు. మూడో ప్రపంచ యుద్ధం రాబోతోందని నోస్ట్రాడమస్ అనే భారతీయ జ్యోతిష్యుడు కుశాల్ కుమార్ చెప్పారు.ఇంతకుముందే ఈ జోస్యం చెప్పిన కుశాల్.. చెప్పిన రోజున ప్రపంచంలో పెను యుద్ధం మొదలవుతుందని పునరుద్ఘాటించాడు. దీనిపై అంతర్జాతీయ స్థాయిలో చర్చ జరుగుతోంది. ఈ జ్యోతిష్యుడు ప్రపంచంలో జరిగే ముఖ్యమైన సంఘటనలను అంచనా వేస్తాడు. ఇదంతా వేగంగా వైరల్‌గా మారింది.ఇజ్రాయెల్ మరియు హమాస్ మధ్య యుద్ధం తీవ్రమవుతుందని, అలాగే రెండు కొరియాల మధ్య ఘర్షణ మరియు చైనా, తైవాన్, రష్యా లు యుద్ధభూమికి చేరుకుంటాయని జ్యోతిష్కుడు అంచనా వేస్తున్నారు. ఇది యుద్ధానికి దారి తీస్తుంది. వేద జ్యోతిష్యం ద్వారా చెప్పవచ్చని కుశాల్ కుమార్ చెప్పారు. ప్రతి గ్రహం మరియు రాశిచక్రం దీని కోసం పరిగణించబడుతుంది. ప్రతి వ్యక్తి తదనుగుణంగా చర్యను పరిశీలిస్తాడు.జూన్ 18 నుండి యుద్ధం ప్రారంభమవుతుంది. . జూన్ 18 బలమైన అవకాశం.ఇవి జూన్ 10, 29 తేదీల్లో జరిగే అవకాశం ఉంది. గ్రహ స్థితిని పరిశీలిస్తున్నప్పుడు, ఈ రోజుల్లో యుద్ధాన్ని ప్రారంభించడం బలమైన అవకాశం. పాకిస్థాన్‌లో ఉగ్రదాడులు, దక్షిణ కొరియా భూభాగంలోకి ఉత్తర కొరియా చొరబాటు. జ్యోతిష్కుడు ఇజ్రాయెల్ మరియు లెబనాన్ మధ్య వివాదం అన్ని సూచనలు అని పేర్కొన్నాడు.

# బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**వేములవాడ, జూన్ 16 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రాజన్న సిరిసిల్ల కలెక్టర్ గా సందీప్ కుమార్ ఝా ఆదివారం ఉద్యోగ బాధ్యతలు ఆదివారం స్వీకరించారు. అంతకుముందు ఆయన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనానికి వెళ్ళగా, అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యా నాయక్ , ఆలయ ఇంచార్జీ ఈఓ రామకృష్ణ పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు .ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయగా, అర్చకులు ఆయనను ఆశీర్వదించారు. అక్కడి నుంచి కలెక్టర్ నేరుగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్ కు చేరుకొని బాధ్యతలు స్వీకరించగా, అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యా నాయక్ పుష్ప గుచ్చం అందజేశారు. ఆయా శాఖల ఉన్నతాధికారులు కలెక్టర్ ను కలిసి పూల మొక్కలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ...



**గజ్వేల్, జూన్16( మన వార్త ప్రతినిధి జీ మురళి )**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద ఆదివారం వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వారి ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ,వాసవి క్లబ్ అద్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్, ప్రధాన కార్యదర్శి సిద్ది నవీన్,వాసవి క్లబ్ యూత్ అధ్యక్షుడు జిల్లా ప్రసాద్ మాట్లాడుతూ వాసవి క్లబ్ సభ్యుడు బుస్స సిద్దేశ్వర్ నాగరాణి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా అల్పాహారం పంపిణీ చేయడం జరిగిందని, మానవ సేవే మాధవ సేవ అని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు కాశీనాథ్, పడకంటి రవి, కైలాస ప్రశాంత్,ఉమేష్, గందే రమేష్, సామా శ్రీధర్, ఉప్పల చంద్ర శేఖర్,నితీశ్, గందే సంతోష్, బుస్స సిద్దేశ్వర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మేడ్చల్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మహ్మద్ శఫీ జన్మదిన వేడుకలు..



**మేడ్చల్ జిల్లా (మన వార్త ప్రతినిధి:అంతోని)**
మేడ్చల్ జిల్లా హజ్ కమిటీ సభ్యులు మహ్మద్ ముజిబ్,మేడ్చల్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మహ్మద్ శఫీ జన్మదిన వేడుకలుపాల్గొన్న టీపీసీసీఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ హజ్ కమిటీ సభ్యులు మహ్మద్ ముజిబ్ మేడ్చల్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మహ్మద్ శఫీ జన్మదిన వేడుకలు శామీర్ పేట్ లో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని అశ్వీర్వదించారు.ఈ సంధర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణసంచా పేల్చి కొలాహలంగా అంగరంగ వైభగం నిర్వహించారు.

## ఉచిత నోట్ బుక్స్,క్యాష్ అవార్డ్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్..



**వేములవాడ, జూన్ 16 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
హైదరాబాద్ పట్టణంలోని అలియబాద్ లోని మున్నూరు కాపు సంఘం ఆవరణలో పాత నగర మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత నోట్స్ బుక్ పంపిణీ %ఎ%మెరిట్ స్టూడెంట్స్ క్యాష్ అవార్డ్స్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.సంఘ సభ్యులు ప్రభుత్వ విప్ ను ఘనంగా సన్మానించారు.

# ఘనంగా పోచమ్మ బోనాలు





**శంకరపట్నం,జూన్16 (మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
తాడికల్ గ్రామంలోని ఎల్లమ్మ జాతర సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. మొలంగూర్ గ్రామంలో పెద్దమ్మ జాతర సందర్భంగా ముదిరాజ్ కులస్తులు పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు.ప్రతి ఇంటి నుండి బోనాలు నెత్తిన ఎత్తుకొని మహిళలు ఆలయానికి బయలుదేరారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు.శివసత్తుల, పూనకాలు,పోతురాజుల విన్యాసాలు,యువకుల కేరింతల మధ్య బోనాల ఊరేగింపు ఘనంగా జరిగింది. ఆయా గ్రామాల ప్రజలు పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకుని గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, బోనాల నైవేద్యాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు,ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న డిప్యూటీ చైర్మన్ లెజిస్లేటివ్ కౌన్సిల్ బండ ప్రకాష్..



**వేములవాడ, జూన్ 16 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరము కళ్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోక్తా ఆశీర్వచనము చేసినారు.ఆలయ ఈఓ రామకృష్ణ శాలువా కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.వీరి వెంట బి శ్రీనివాస్ ఏ ఈ ఓ, ప్రోటోకాల్ పరివేక్షకులు సిరిగిరి శ్రీరాములు ,ఆలయ పరివేక్షకులు తిరుపతిరావు, ఇన్స్పెక్టర్ చెక్కిలా అశోక్, వంశి మోహన్ శర్మలు ఉన్నారు.

## అభివృద్ధి పనుల పైన ఇంజనీరింగ్ అధికారులతో కార్పొరేటర్ శ్రావణ్...



**మల్కాజ్గిరి జిల్లా (మన వార్త ప్రతినిధి:అంతోని)**
మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ తన కార్యాలయం లో అభివృద్ధి పనుల పైన ఇంజనీరింగ్ అధికారుల తో సమీక్ష చెయ్యడం జరిగింది.బోనాల పండుగను దృష్టి లో పెట్టుకొని తగిన పనులు చెప్పట్టాలని అధికారులకు సూచించడం జరిగింది.సఫిలగూడ ట్యాంక్ బండ్ పైన ఓపెన్ ఎయిర్ జిమ్ రిపేర్ చెయ్యాలని, మురుగు నీరు చెరువు లో కలవకుండా చూడాలని కోరడం జరిగింది.పలు రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, నాలా పనుల పైన సమీక్ష లో అధికారులతో పని పురోగతి పైన చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఏ.ఈ దీపక్, రమేష్ మరియు చరవాణి లో జోనల్ కమీషనర్ రవి కిరణ్, డి.ఈ మహేష్ పాల్గొనడం జరిగింది.

# జీతాలు సరిఅయిన టైమ్ కు వస్తున్నాయా లేదా?




**అడగడం మానేసి కార్మికులపై వత్తిడి..**
**మల్కాజ్గిరి జిల్లా (మన వార్త ప్రతినిధి:అంతోని)**
మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కు వివిధ సంఘాల నుండి డిమాండ్. నియోజకవర్గం నిండి పోయిన నాళాలను నుండి మా పరిశుద్య కార్మికులతో చేత్తా చేదరాన్ని తీయించాడం బాగానే ఉంది.కాని వాటిని తియడాన్కి పనిముట్లు ఉన్నాయలేదా? కాలకు ప్లాస్టిక్ షూలు,చేతులకు బ్లౌజులు,మూతికి మాస్కులు ఉన్నాయ లేదా? అని చూడక పోవడన్ని ఎలాంటి పరికరాలు లేకుండా మురికి కాల్వలల్లో దించి పనిచేయించడన్ని గద్దర్ అభిమానుల సంఘం,అణగారి న ప్రజల హక్కుల పోరాట కమిటి, తెలంగాణ అంబేద్కర్ యు వజన సంఘాలు తీవ్రంగావ్యతి రేకిస్తున్నాయి.సఫాయి కార్మికులకుసబ్బులు,కోబ్బరినూనే,డ్రెస్సులు,షూలు,చేప్పులు,వారి విధులకు అవసరమైన పనిముట్లు ఇప్పియాకుడ,జీతాలు సరిఅయిన టైమ్ కు వస్తున్నా యా లేదా? అధికారులు పట్టించు కుంటున్నారా లేదా ? అడగడం మానేసి కార్మికులపై వత్తిడి తేవడన్ని జీడిఎస్. ఓపిసిఎల్ సి.టిఏవైఎస్,మూకుమ్మడిగా ఖండిస్తున్నాం.మర్రి రాజశేఖర్ రెడ్డి అల్వాల్ జిహెచ్ఎంసి కార్మికులు ఎంతమంది పర్మనేట్ ఉద్యో గులు ఉన్నారు? కాంట్రాక్ట్ కార్మి కులు ఎంత మంది?ఉన్నారో తేలసుకోని వారిని పర్మనేట్ చేయించాలని, పైన పేర్కోన్న పనిముట్లు వేంటనే ఇప్పించాల ని,పదవి విరమణ చేసిన కార్మి కులకు పించన్లు,జిపిఎఫ్, ఇన్ క్యాష్ మేంట్ డబ్బులు ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నాం సి.యల్.యాదగిరి ,ప్రదానకార్యదర్శి,అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి అద్యక్షులు గద్దర్ అభిమానుల సంఘం, సిహెచ్.అవిలయ్య , అద్యక్షులు,తేలంగాణ అంబేద్కర్ యువజన సంఘం.


## తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంది పురస్కారాలు



**వేములవాడ జూన్ 16 ( మన వార్తా ప్రతినిధి )**
హైదరాబాదులో రవీంద్ర భారతి లో శనివారం రోజున తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంది పురస్కారాలు అవార్డులను అందుకున్న పూస యమునా రాణి శివతేజ గంగపుత్ర టీ ఎం బి ఎం వ ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖ్యఅతిథితులైన తెలంగాణ శాసన కౌన్సిలర్ డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్ ముదిరాజ్ హీరో సుమన్ రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ఎమ్మెల్సీ ఎల్ రమణ ఈ ప్రోగ్రాం కి హాజరైన మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం





**శంకరపట్నం,జూన్ 16(మన వార్త ప్రతినిధి)**
మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం శాంతి నది తీరం అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణం కలియుగ ప్రత్యక్ష దైవం కాలజ్ఞానకర్త జగద్గురు అయినటువంటి శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గోవిందమాంబ కళ్యాణం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పోలోజు మల్లయ్య చారి భాగ్యలక్ష్మి గారి దంపతులచే గత 21 సంవత్సరం ముందు నిర్మించబడిన దేవాలయంలో ఏకవింశతి 21వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని స్వామివారి కళ్యాణం నిర్వహించబడినది. ఇట్టి కార్యక్రమంలో ఉదయం సుప్రభాత సేవ మూల విరాట్ స్వామివారికి పంచామృత అభిషేకము అష్టోత్తర శతనామ పూజ తదనంతరం స్వామివారి కల్యాణ మహోత్సవం శాంతి హోమం కూడా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పలు గ్రామాల భక్తులు గ్రామ వాస్తవ్యులు కళ్యాణ మహోత్సవంలో కూర్చుండి హోమ కార్యక్రమం కూడా నిర్వహించి స్వామి వారు తీర్థప్రసాదాలు స్వీకరించారు. అని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పోలోజు మల్లయ్య చారి తెలిపారు. భక్తులందరూ విచ్చేసినందుకు సంతోషధాయకమని, ఇలాగే ప్రతి కార్యక్రమానికి భక్తులు విచ్చేసి స్వామి వారి కాలజ్ఞాన తత్వాలు స్వామివారి మహిమ గురించి పలు గ్రామాలకు కూడా తెలియజేసి అందరు కూడా శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారిముత్తోజు వెంకటస్వామి,పాల్గొని ఈ దేవాలయంలో స్వామి వారి పూజ చేయడం నాకు ఎన్నో జన్మల సుకృతం అని తెలిపారు. పోలోజు సుమన శాస్త్రి ఈ దేవాలయం మా వంశీకులచే మా నాన్నగారు దేనికి వ్యవస్థాపక ధర్మకర్త కావడం నాకెంతో సంతోషంగా ఉంది వారి కుమారుడిగా నేను జన్మించడం నా పూర్వజన్మ సుకృతం అని భావోద్వేగానికి లోనయ్యారు. నర్సింగ్ రోజు లింగమూర్తి చారి పోలోజు సాయిచరణ్ కొండపాక శశికాంత్ పలు గ్రామాల భక్తులు కూడా ఉన్నారు.

# మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల నూతన కార్యవర్గం..



**వేములవాడ, జూన్ 16 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ మున్సిపల్ పారిశుధ్య కార్మికుల నూతన కార్యవర్గం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి కడారి.రాములు,జిల్లా అధ్యక్షులు అజ్జ.వేణు,జిల్లా నాయకురాలు కె.వి.అనసూర్య ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులను ప్రభుత్వ. ఉద్యోగులుగా గుర్తించాలని ,కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని,ఏరియాస్ వేతనాలు చెల్లించాలని,హెల్త్ కార్డ్ లు ఇవ్వాలని,అదనపు పనిభారం తగ్గించాలని,జనాభాకు తగ్గ కార్మికులను నియమించాలని ఈ సందర్భంగా కోరారు మానుపాటి రాజయ్యఅధ్యక్షులు,గాజుల.వజ్రవ్వ ఉపాధ్యక్షులు,ఎందుల మల్లేషం కార్యదర్శి,కుంటాల హరీష్ సహాయ కార్యదర్శి,ఎదురుగట్లు దుర్గయ్య కోశాధికారి,టాంర్డ నర్సవ్వ సహాయ కార్యదర్శి,పెంట భూమయ్య సహాయ కార్యదర్శి,పెంట, నరేశ్కౌన్సిల్ సభలు,అంగూరి కనకవ్వ,శ్రావనపెల్లి మల్లేశ్వరి,పెంట గట్టవ్వ, కుమ్మరి మంగమ్మ,పెంట భారత్రవ్వ,శ్రావణ పెల్లి అంజికుమార్ ,పదులభారత,కుమ్మరి నారాయణ,గాజుల చంద్రయ్య, నమలకాండ కమల గాజుల దేవమ్మ నూతన కార్యవర్గం కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# షహీద్ పొల్నేని రవీందర్ రావు 27వ వర్ధంతి వేడుకలు..



**జమ్మికుంట, జూన్ 16( మన వార్త ప్రతినిధి):**
భారతీయ జనతా పార్టీ జమ్మికుంట మండల శాఖ అధ్యక్షుడు షహీద్ పొల్నేని రవీందర్ రావు 27వ వర్ధంతిని పట్టణంలోని కోరపల్లి రోడ్ లో బీజేపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ మాజి చైర్మన్ శీలం శ్రీనివాస్, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు లు మాట్లాడుతూ రవీందర్ రావు చిన్నప్పటినుండి సంఘ పరివార్ క్షేత్రాలలో చురుకుగా పనిచేస్తూ జమ్మికుంట మండలం పూర్తి సమన్వయ కార్యకర్తగా పనిచేస్తూ మరియు మండల అధ్యక్షుడిగా బిజెపి పార్టీ ప్రతిష్ట కోసం కృషి చేసి నక్సలైట్ల చేతిలో ప్రాణాలు విడిచిన మహనీయుడని వారి సేవలను ఉద్దేశించి కొనియాడారు.ఈ కార్యక్రమంలో అప్పం మధు యాదవ్, కైలాసకోటి గణేష్, అప్పల రవీందర్, యమసాని సమ్మయ్య , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# అరుంధతి రాయ్ ప్రాసిక్యూషన్‌కు అనుమతిని ఉపసంహరించాలి..



**-సిపిఎం జోన్ కమిటీ సభ్యులు రాము.**

**జమ్మికుంట, జూన్ 16( మన వార్త ప్రతినిధి):**

యుఎపిఎ వంటి తీవ్రమైన సెక్షన్ల కింద రచయిత అరుంధతి రాయ్ ను ప్రాసిక్యూట్ చేయడానికి అనుమతించడాన్ని సిపిఎం జోన్ కమిటీ సభ్యులు రాము ఒక ప్రకటన ద్వారా తీవ్రంగా ఖండిచారు. 14ఏళ్ల నాటి కేసులో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా ఇలా అనుమతి మంజూరు చేయడం దురుద్దేశంతో తీసుకున్న చర్య అని విమర్శించారు. ఐపిసి 124ఎ, 153ఎ, 153బి, 504, 505, 13 యుఎపిఎ వంటి తీవ్రమైన సెక్షన్ల కింద ప్రాసిక్యూట్ చేయడానికి అనుమతినివ్వడం ప్రజల ప్రజాస్వామిక హక్కుల కోసం నినదించే గొంతులను అణచివేయాలని బిజెపి ప్రభుత్వం భావిస్తోందని స్పష్టమవుతోందని అన్నారు. అరుంధతిరాయ్ ప్రాసిక్యూషన్‌కు అనుమతిని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.రచయిత అరుంధతి రాయ్ నీ విద్యావేత్త షేక్ షౌకత్ హుస్సేన్‌ను 14ఏళ్ల నాటి కేసులో యుఎపిఎ కింద ప్రాసిక్యూషన్ చేసేందుకు అనుమతినివ్వడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండించింది. ఎన్నికల ఫలితాల అనంతరమే ఇలా చేయడం ఇది భావ ప్రకటనా స్వేచ్ఛకు వ్యతిరేకంగా తీసుకున్న ప్రతీకార చర్యే అని విమర్శించారు. వారిద్దరికీ మద్దతుగా నిలుస్తామని తెలిపారు. ఈ చర్యకు వ్యతిరేకంగా ప్రజాస్వామిక వాదులందరూ గళమెత్తాలని పిలుపునిచ్చారు.

# ఆసుపత్రిలో అందుబాటులో లేని సిబ్బంది




**చందుర్తి మండల్, జూన్ 16 (మన వార్త ప్రతినిధి ముఖేష్):** కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్ర సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, సమయానికి అందుబాటులో ఉండడం లేదంటూ గతంలో నుండి చాలానే విమర్శలు వస్తున్న నేటికీ వారి తీరులో ఎలాంటి మార్పు కనబడడం లేదు.వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎదురుచూపులే తప్ప, సరైన సమయంలో వైద్యం అందడం లేదని గ్రామ స్తులు ఆరోపించారు. శనివారం సాయంత్రం మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన మల్యాల శివవ్వ అనే వృద్ధురాలిపై కుక్క దాడిచేయగా వైద్య సేవ నిమిత్తం చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రా నికి వచ్చారు. సిబ్బంది ఎవ్వరు లేకపోవడంతో చాలాసేపు నిరీక్షించారు. ఆసుపత్రి వైద్య అధికారికి ఫోన్ చేయగా సిబ్బందిని పంపిస్తానని తెలిపిన దాదాపు గంట వరకు ఎవ్వరు రాలేదని, దానితో అంబులెన్స్ సిబ్బంది వైద్య సేవలు అందించాలని బాధితురాలు ఆవేదన చెందింది. ఇప్పటికైనా పై స్థాయి అధికారులు ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకొని రోగులకు అందుబాటులో ఉండేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



**గజ్వేల్ జూన్ 16(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయంలో వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్, వాసవి యూత్ క్లబ్, వాసవి వనిత క్లబ్, వాసవి క్లబ్ అధ్యక్షులు జగ్గయ్య గారి శేఖర్, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డౌన్ టు డస్క్ 2024 సేవా కార్యక్రమాల్లో భాగంగా గోమాత పూజ నిర్వహించారు. ముఖ్య అతిథిగా దాసరి శ్రీనివాస్ గుప్తా పాల్గొని వివిధ కార్యక్రమాలు వాసవి క్లబ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వాసవి మాతాకీ పూజలు నిర్వహించి ఉమామహేశ్వరి ఆలయానికి సంబంధించిన హారతి పళ్లెం, అల్మారా అందజేశారు. శిశుమందిర్ విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగ్, పెన్సిల్ అందించారు. మార్కెట్లో కూరగాయలు అమ్మే నిరుపేద చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ. పాఠశాలలకు, అయ్యప్ప దేవాలయం కు ప్లాస్టిక్ మినీ వాటర్ ట్యాంక్ అందజేశారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ ద్వారా గజ్వేల్ వాసవి క్లబ్ యూత్ క్లబ్ వనితా క్లబ్ వారికి ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో కార్యక్రమాలకు అవార్డు పొందారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్ రూ. 7500 విరాళం వాసవి యూత్ అధ్యక్షుడు జిల్లా ప్రసాద్ రూ. 7500 వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మరియాల అనిత గోల్డ్ మెడల్ జనరల్ సెక్రటరీ పద్మ సిల్వర్ గోల్డ్, ట్రెజరీ చంద్రకళ సిల్వర్ గోల్డ్ అందజేశారు. ఇలాంటి కార్యక్రమాలు అందుబాటులో ఉ ంటూ మరిన్ని సేవలు ఎన్నో చేయాలని వాసవి క్లబ్ చీఫ్ గెస్ట్ శ్రీనివాస్ గుప్తా అన్నారు. ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ యూత్ సకాలంలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వాసవి క్లబ్ వాసవి యూత్ వనిత క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిరాణా వర్తక




సంఘం అధ్యక్షుడు సిద్ధి బిక్షపతి, వాసవి యూత్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సిద్ధి నవీన్ కుమార్, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు జిల్లా ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి సంపత్, కోశాధికారి కాపర్తి సంతోష్, అయ్యప్ప దేవాలయం అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రవీందర్, వాసవి క్లబ్ సభ్యులు కైలాస ప్రశాంత్, ఉమేష్, సిరిపురం సత్యనారాయణ, నితీష్, రమేష్, ఆంజనేయులు, కాశీనాథ్, సామా శ్రీధర్, చంద్రశేఖర్, కైలాస హౌశ్రీకాంత్, జిల్లా చందు, భాస్కర్, విక్రాంత్, సందీప్, గందె సంతోష్, శ్రీలన్, వాసవి, వనిత క్లబ్ అధ్యక్షులు మర్యాల అనిత, జనరల్ సెక్రటరీ తెరల పద్మ, కోశాధికారి మహంకాళి చంద్రకళ, పీఆర్వో జగ్గయ్యగారి లత, వాసవి క్లబ్ యూత్ క్లబ్, తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రగతి యువత చేతుల్లోనే బెల్లంపల్లి



**మంచిర్యాల్ జూన్ 16 ( మన వార్త ప్రతినిధి )**

దేశ ప్రగతి యువత చేతుల్లోనే ఉందని ప్రతి ఒక్కరు సన్మార్గంలో పయనించి సమాజ అభివృద్ధికి దోహత పడాలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తెలిపారు. ఆదివారం పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా కాసిపేట మండలంలో యువతకు క్రీడా సామాగ్రి పంపినకి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్నటువంటి యువకులు చెడు మార్గాలకు వైపు పయనించవద్దని తల్లిదండ్రులు వారిపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయవద్దని తెలిపారు. ఈ మధ్యకాలంలో చాలామంది యువకులు గంజాయి ఇతర డ్రగ్స్ కు అలవాటై బంగారు జీవితాన్ని పాడు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. యువత కు అండగా నిలవాలని ఉద్దేశంతో తమ అధికారి రామగుండం సిపి శ్రీనివాస్ ఆదేశాలతో యువకులకు క్రీడ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. దీనిలో భాగంగా క్రీడా సామాగ్రిని పంపిణీ చేస్తూ వారికి అన్ని విధాలుగా చేతనోస్తున్నామని తెలిపారు. యువత కూడా క్రీడల్లో రాణిస్తూ క్రమశిక్షణతో ముందుకు సాగాలని తల్లిదండ్రుల కలలు సహకారం చేయాలని తెలిపారు. అనంతరం క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ శశిధర్ రెడ్డి ఎస్ఐలు పాల్గొన్నారు.

# ఐలు శిక్షణ తరగతుల్లో పాల్గొన్న వేములవాడ న్యాయవాదులు




**వేములవాడ జూన్ 16( మన వార్త ప్రతినిధి)**

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 15 ,16 తేదీలలో రంగారెడ్డి జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదులకు నూతన చట్టాలపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా తరగతులకు వేములవాడ బార్ అసోసియేషన్ తరపున న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ శిక్షణలో వృత్తి మెళుకువలు, రాబోయే కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐలు రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ ను వేములవాడ బార్ అసోసియేషన్ తరపున శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, సీనియర్ న్యాయవాదులు పొత్తూరు అనిల్ కుమార్, గడ్డం సత్యనారాయణ రెడ్డి, అయిల్నేని కిషోర్ రావు, వేముల సుధాకర్ రెడ్డి, పెంట రాజు, నక్క దివాకర్, జంగం అంజయ్య, రేగుల రాజ్ కుమార్, బొడ్డు గంగరాజు, గుజ్జె మనోహర్, బొజ్జ నరేష్, బొడ్డు ప్రశాంత్ కుమార్, బొజ్జ మహేందర్, కాతుబండ నర్సింగరావు, పంపరి శంకరయ్య, నేదురి అభిలాష్, కట్కం జనార్ధన్, గోలి కిరణ్, కనికరపు శ్రీనివాస్, బీమా మహేష్ బాబు, మహిళ న్యాయవాదులు జక్కుల పద్మ, బూర సరిత, తమ్మిడి అన్నపూర్ణ, మొగిలి సుజాత పాల్గొన్నారు..

# ట్రాక్టర్ వెనుక టైరు పైనుండి వెళ్లడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు



**శంకరపట్నం,జూన్ 16(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన ఎడ్ల సమ్మయ్య పై ట్రాక్టర్ వెనక టైరు పోవడంతో తీవ్ర గాయాలు అయ్యాయి.స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఎడ్ల సమ్మయ్య ఇంటి ప్రక్కన ట్రాక్టర్ ఆఫ్ చేసి ట్రాక్టర్ కి తాళం వదిలేసి ఇంట్లోకి వెళ్ళాడు.కొంత సమయానికి తాళం తీసుకొద్దామని వెళ్ళగా,ఆఫ్ చేయబోయి ఆన్ చేసాడు.ఈ సంఘటనలో ట్రాక్టర్ గేర్ లో ఉ ండడంతో ఒక్కసారిగా వెనుక టైరు సమ్మయ్య పై నుండి వెళ్ళింది.గమనించిన స్థానికులు 108కు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న సిబ్బంది,ప్రథమ చికిత్స అందిస్తూ హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మెరుగైన వైద్యం నిమిత్తం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# గజ్వేల్ సంతోషిమాత ఆలయంలో కొనసాగుతున్న రజతోత్సవ వేడుకలు



**గజ్వేల్ జూన్ 16 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని శ్రీ సంతోషిమాత ఆలయంలో కొనసాగుతున్న రజతోత్సవ వేడుకలు ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఎన్సీ సంతోష్ అనంతరం పురోహితులు దేశపతి రాజశేఖర శర్మను శాలువాతో సత్కరించి మెమొంటు అందజేసి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ఎన్సీ సంతోష్ మాట్లాడుతూ ప్రజలను భక్తి మార్గం వైపు మల్లే విధంగా రాజశేఖర శర్మ చేస్తున్న కృషి అభినందనీయమని ఆలయ రజితోత్సవ వేడుకల్లో పాల్గొని రాజశేఖర శర్మకు చిరు సన్మానం చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నేతి శ్రీనివాస్,నాయకులు గుడాల రాధాకృష్ణ , ఉత్తునూరి సంపత్, బాలేష్,విష్ణు తదితరులు పాల్గొన్నారు

# గజ్వేల్ లో పల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం




**గజ్వేల్. జూన్ 16(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ సంగాపూర్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన పల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆదివారం ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణం దినదిన అభివృద్ధి చెందుతుందని, వ్యాపారానికి అనుకూలమైన ప్రాంతం గజ్వేల్ లో ప్రారంభించిన పల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి డాక్టర్లకు అభినందనలు తెలిపారు ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జఖీయుద్దీన్, జెడ్పిటిసి మల్లేశం,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఐ ఎం ఎ గజ్వేల్ అధ్యక్షులు డాక్టర్ లింగం,బి ఆర్ ఎస్ నాయకులు గుంటుకు రాజు, డాక్టర్ తుషార్,డాక్టర్ మహేష్, డాక్టర్ శ్రీనాథ్,నవీన్ రావు, ఆలీ, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మోహన్ బాబు, శ్రవణ్, వెంకట్ గౌడ్, హాస్పిటల్ యాజమాన్యం,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

# OUJACకోఆర్డినేటర్ దుర్గం మల్లేష్



**మంచిర్యాల్ జూన్ 16 ( మన వార్త ప్రతినిధి)**

హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్ లోని తన నివాసం లో ఆదివాసీ ఉద్యమ నాయకుడు , బహుజన బందువు చిన్న వయసులోనే పేపర్ బాయ్ నుండి ఎంఎల్ఏ గా ఎదిగిన ఒదిగి ఉండే మంచి మనసున్న పేద ప్రజల మహారాజు , ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్న కి జన్మదిన సందర్భంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో నార్నూర్ ఎంపిటిసి కొలట్కర్ పరమేశ్వర్ పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో ఓట్ల శాతం తగ్గడంపై దృష్టి సారించాలి

**మందమర్రి జూన్ 16 ( నేటి మన దేశం)**



మంచిరాల లో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తన నివాసంలో మందమర్రి మున్సిపాలిటీ తో పాటు మండలానికి సంబంధించి బూతులెవల్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయాబూతుల వారిగా కాంగ్రెస్ పార్టీకి పోలైనటువంటి ఓట్ల వివరాలను అడుగు తెలుసుకున్నారు. ఆయా బూతు లో ఓట్లు తగ్గడంతో బూతులు ఇంచార్జను ఎందుకు తగ్గాయని ఆరా తీశారు. అంతే కాకుండా ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఐదు గ్యారంటీలు అమలు చేసిందని ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుంటే ఓట్లు తగ్గడం ఏమిటని నాయకులను ప్రశ్నించారు. రెండున్నర లక్షల నుండి మూడు లక్షల మెజారిటీతో పెద్దపెల్లి లో గెలవాల్సి ఉండగా కేవలం 1, 31 వేల ఓట్లతో విజయం సాధించడం దీనిని లోతుగా నాయకులు కార్యకర్తలు అధ్యాయ నం చేయాలని చెప్పారు. పార్టీకి అంకితభావంతో పనిచేసే నాయకులను కార్యకర్తలను ఎప్పుడు పార్టీ అండగా ఉంటుందన్నారు. త్వరలోనే తన తానేవాడు పెద్దపెల్లి ఎంపీ వంశీ వివేక్ తో నియోజకవర్గంలో సమావేశం ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు.